తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
ఆదివారం
24 ఆగస్ట్ 2025



# లోటుపాట్లు లేకుండా నిమజ్జన ఏర్పాట్లు

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ, భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగ కుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయ్యాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. శనివారం గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల తనిఖీలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మేడ్చల్ డిసిపి కోటి రెడ్డి లతో కలిసి శామీర్ పేట్ చెరువులో నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడూతూ.. గతంలో జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ఈసారి ఏర్పాట్లు పూర్తి చేయ్యా లని అధికారులకు సూచించారు. చెరువు పరిసరా లలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున నీటి మట్టం ఎక్కువగా ఉన్న మధ్య భాగంలో నిమజ్జ నానికి ఏర్పాట్లు చేయ్యాలన్నారు. విగ్రహాల వాహానాలు వెళ్లేందుకు రహాదారిని పరిశీలించి, వెంటనేరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అర్ అండ్ బి, పోలీసు, విద్యుతు శాఖల అధికారుల సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. రాత్రి పూట కూడా నిమజ్జనం జరుగుతుందని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. అందుకు అవసర మయ్యేలా మసకగా ఉండకుండా వెలుగు ఉండేలా స్తంబాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయ్యాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులకు సరిపడా మోబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయ్యా లన్నారు. గతంలో 3 క్రేన్లు పెట్టడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ తెలుపగా, ఈ సారి 4 క్రేన్లు పెట్టమని కలెక్టర్ ఆదేశించారు. చెరువు దగ్గరికి భక్తులు వెళ్లకుండా బారిగేడింగ్ నిర్మించాలని సూచించారు. క్రేన్ పెట్టడానికి స్పాట్లను ఏర్పాటు చేయ్యాలని, క్రేన్ ల దగ్గర డ్రైవరు, సిబ్బంది అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. భక్తులకు త్రాగునీరు, వైద్య సదుపాయం, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు తలెత్త కుండా అధికారులందరు ఏర్పాట్లు పూర్తి చేయ్యా లని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారి, ట్రాఫిక్ ఎసిపి వెంకట్ రెడ్డి, విద్యుత్తు, పోలీస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణహితమైన నగరం దిశగా హైదరాబాద్

## చెరువుల పునరుద్ధరణ పెద్దయెత్తున చేపట్టామన్న హైడ్రా కమిషనర్



**హైదరాబాద్, ఆగస్టు 23 (జనంసాక్షి) :** పర్యావరణ హితమైన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఈ క్రమంలో చెరువుల పునరుద్ధరణను పెద్దయెత్తున చేపడుతున్నామన్నారు. పర్యావరణ హితమైన నగరాల అభివృద్ధిని కాంక్షిస్తూ బయోఫిలిక్ అర్బనిజం వైపు అనుసరించాల్సిన విధానాలు, వ్యూహాలు పేరుతో శనివారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా ఏర్పాటు చేసిన దక్షిణమండలి సమావేశంలో హైడ్రా ఉద్దేశాలను కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరించారు. నగరంలో గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరదల నివారణతో పాటు.. పర్యావరణ హితమైన నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈక్రమంలో చెరువులు, నాలాల ఆక్రమణలను తొలగించడంతో పాటు.. విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రధాన కర్తవ్యం అయినా.. వీటిని నివారించే క్రమంలో చెరువుల పునరుద్ధరణ, కాలుష్య నివారణ అంశాలపై దృష్టి పెట్టాల్సి వస్తోందన్నారు. ఈ క్రమంలోనే 500ల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాం, పార్కులను పునరుద్ధరించాం.. నగరంలో ఉన్న చెరువులన్నిటినీ పర్యావరణ కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని కమిషనర్ చెప్పారు. వివిధ రాష్ట్రాలకు చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు, ఆర్కిటెక్ట్ ఇంజినీర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా అనంతగిరి



## ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం

- దేవాలయ విశిష్టతకు అపఖ్యాతి
- శనివారం కోనేరు వీరహనుమాన్ టెంపుల్‌లో వెలగని జ్యోతి
- వసూళ్లపై ఉన్న శ్రద్ధ నిర్వాహణపై లేదా..?







వికారాబాద్ ఆగస్టు 23, (జనంసాక్షి): యుగాల కాలంనాటి చరిత్ర కలిగిన అనంతగిరి ఆలయం. పచ్చని భూలోక స్వర్గంలా ప్రకృతి ఒడి.. మూసి జన్మస్థలం, అనంతగిరికా హవా లాకొ మరిజోంకా దవా తెలంగాణ ఊటిగా ప్రసిద్ధి చెందింది. ఆలయానికి రోజురోజుకు ఎక్కువ మంది భక్తులు, పర్యటకులు రావడంతో కేంద్ర బిందువుగా ప్రసిద్ధి చెందింది. కానీ ఆలయ పరిసరాలు మాత్రం అపరిశుభ్రతతో దర్శనమిస్తున్నాయి. శ్రావణ ఆఖరి శనివారం శనిఅమావాస్య సందర్భంగా భక్తుల తాకిడి పెరిగినా.. కోనేరు మార్గం పరిసర ప్రాంతాల నిర్వహణ భక్తులకు ఇబ్బందికరంగా మారింది. చెత్త చెదారం పిచ్చిమొక్కలతో దర్శనం ఇవ్వగా ఆలయం ప్రాఖ్యాతి ప్రతిష్టతను తెలుసుకోవాల్సిన భక్తులు అసౌకర్యాల కారణంగా ఇబ్బంది పడ్డారు. అప్పట్లో మెయింటేనేన్స్ బాగుండేదని, ఇప్పుడు సరిగా లేదని వాపోతున్నారు. అప్పట్లో గుడి బాగుండేదని ఇప్పుడేంటి ఇలా ఉందంటూ... నిరూత్సహంతో వెనుదిరిగారు. శనివారం నాడు కూడా కోనేరు వీర హనుమాన్ ఆలయంలో జ్యోతి వెలిగించకపోవడం దేనికి సంకేతమని ఆలయ నిర్వహణ మెరుపడాలని భక్తులు కోరుకుంటున్నారు. మార్కండేయ స్వామి వారి చరిత్రలో అనంతగిరి ప్రత్యేక ఘట్టం అలాంటి ఆలయంలోకి భక్తులు వెళ్లాలంటే భయమయ్యే విధంగా పిచ్చిమొక్కలు పెరిగాయి. చరిత్ర విశిష్టతను దెబ్బతీసేలా ఉండటం బాధాకరం. ఆలయానికి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ వసూళ్ళ, షాపుల టెండర్లపై ఉన్న శ్రద్ద నిర్వహణలో ఎందుకు లేదని భక్తులు వాపోతున్నారు. వికారాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు స్పందించి దేవాదాయ శాఖ దృష్టికి ఈ విషయాన్నీ చేర్చి ఆలయ అభివృద్ధి సుదరికరణలో భాగస్వాములై అనంతగి ప్రతిష్టతను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### ఆలయ పరిసరాలను వెంటనే బాగు చేయిస్తాం : ఈఓ నరేందర్



ఆలయ పరిసర ప్రాంతాలన్నీ రేపటిలోగా పరిశుభ్రంగా చేయిస్తాం. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూస్తాం.

## నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తా

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 23 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తామని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ మోక్షిత్ హిల్ వ్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యేను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని సమ స్యల పరిష్కారం కోసం వెంటనే అధికారులకు సూచనలు ఇవ్వనట్లు తెలి పారు. మౌలిక వసతులు కల్పన విషయంలో రాజీ పడకుండా వెంటనే పను లు జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్, సలహాదారులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగరాజ్, అరుణకుమారి, ప్రధాన కార్యదర్శి టీవీఎస్ కుమార్, సంయుక్త కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి కే శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి కే వి విజయకుమార్, ఐటీ వింగ్ కృష్ణ సాగర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సురేందర్, కమలారెడ్డి, చంద్రమోహన్, షేక్ ఖలీల్, ప్రతాప్ గౌడ్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మ్యాట్రెస్‌లను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



**నిజాంపేట్ ఆగస్టు 23 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ తాండా–1లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్తంగా వారి సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 100 బెడ్లను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా విలువలకు పెద్దపీట వేసే ప్రయోజనంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారు చేస్తున్న సేవల ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిఎండి దీపక్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మి, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ రవీందర్, సిఎస్ఆర్ ప్రొఫెషనల్ సైక్లిస్ట్ గ్రూప్ భీమ్ సింగ్ నాయక్, సిఎస్ఆర్ అడ్వైసర్ గడిలా ప్రవీణ్, వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, అడ్వకేట్ విజయ గోపాల్ రావు, హెడ్ మాస్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, పాల్గొన్నారు.



**నిజాంపేట్ ఆగస్టు 23(జనంసాక్షి): తెలంగాణ ఉద్యమ కారుడు, ప్రగతి నగర్ బిఆర్ఎస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షులు ఉప్పు జస్వంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొబ్బ శ్రీను, 6వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఉప్పు శిల్ప తదితరులు పాల్గొన్నారు.**

# దళితులకు వరంగా రాజీవ్ కళ్యాణ మండపం

- రూ.1 కోటి 27లక్షలతో సాగుతున్న పనులను పరిశీలించిన రజితపరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 23 (జనంసాక్షి):** ఉప్పల్ లోని దళితులకు త్వరలోనే రాజీవ్ కళ్యాణ మండపం అందుబాటులోకి రానుంది. హరిజన బస్తీలో రూ.కోటి 27 లక్షలతో రాజీవ్ కళ్యాణ మండపం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి.కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం మండప నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండప నిర్మాణాన్ని గతంలో రూ.42 లక్షలతో చేపట్టారు. ఇటీవల మరో రూ.85లక్షలతో పనులను చేపట్టగా వేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమం లో డిఈ వేనల్లాగౌడ్,ఏఈ రాజ్ కుమార్ ,బాకారం లక్ష్మణ్ ,ఏసూరి యాదగిరి ,లింగంపల్లి రామకృష్ణ ,ఆకారపు అరుణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్లా ప్రభాకర్ రెడ్డి,గుండె అశోక్,తోకట నరేష్, తోకట నర్సింగ్,సి డి వెంకటేష్,బకారం వెంకటేష్,తోకట రాజు,బకారం అరుణ్,గుడిస్స రాజు,ఒకాస్ నరేందర్,సీదు గుండె సాయి,గుండె పుణేందర్, మండల్ నాగరాజు,బోడిగ మల్లేష్ గౌడ్,బకారం మల్లికార్జున్,తోకట కన్నా గుండె సాయిలు,ప్రేమ్,అఫ్గల్ పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వచ్చిన ప్రతిసారి రైతులకు యూరియా కష్టాలు

- బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ల అశోక్

**వికారాబాద్ ఆగస్టు 23, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మార్పు అనే నినాదంతో 6 గ్యారటీలు 420 దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హయాంలో రైతులు యూరియా కోసం హరిగోశలు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడిగళ్ళ అశోక్ అన్నారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ప్రతిసారి రైతులకు కష్టాలు తప్పడం లేదని కాంగ్రెస్ అంటేనే కష్టాలు వస్తాయి అన్నట్టుగా ప్రతి దశలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణలో సరిపడా యూరియా ఎరువులు దొరకక రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. గత కెసిఆర్ పాలనలో రైతే రాజుగా పేరుగాంచిన తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం రోడ్ల మీదకు వచ్చి చెప్పులు లైన్ లో పెట్టి అవస్థలు పడుతున్నారన్నారు,కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇద్దరు కలిసి తెలంగాణ రైతులను నట్టేట ముంచుతున్నారని రాష్ట్రంలో ఒకపక్క యూరియా కోసం రైతులు, మరోపక్క ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ కోసం విద్యార్థులు, వేతనాల కోసం ఔట్సోర్సింగ్ కార్మికులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం బీహార్ ఎన్నికలని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని డ్రామాలు ఆడుతు న్నారన్నారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియాను ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రంలో అడుగడు గున అడ్డంకులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వికారాబాద్ నుండే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సిపిఐ రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్ర చారి, ముత్యాల యాది రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్టు 23 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర నాయకులు అన్నారు. సిపిఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి ఫేజ్–3 భూ పోరాట కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర నాయకులు, భూ పోరాట కమిటీ అధ్యక్షులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర నాయకులు, భూ పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల యాది రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి పేదల, కూలీల, కర్షకుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అని, రెండు తెలుగు రాష్ట్రాలకు గర్వకారణమని తెలిపారు. ఆయన కృషి వలన ఉపాధి హామీ పథకం వచ్చిందని గుర్తు చేశారు. సుధాకర్ రెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి యువతకు పరిచయం చేయాలని, హైదరాబాద్ నగరంలో ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అందరూ సురవరం గొప్పతనాన్ని గుర్తిస్తున్నారని, అటువంటి ఆదర్శ జీవితం కేవలం కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మన్, ఆమనగంటి వెంకన్న, మండల సహాయ కార్యదర్శి కేతరాజు నర్సింహా తదితరులతో పాటు వట్టి నవనీత, కాటి అరుణ, దాసరి ప్రసాద్, యేశాలి నర్సింహా, డోల రాములు, పుల్లయ్య, ఆవుల యాదగిరి, సైదులు, రమేష్ ప్రియా, అన్నపూర్ణ, నీలా, నర్సింహా, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ నాయకులు

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 23 (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉద్యమ నాయకులు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి కి జగద్గిరిగుట్టలోని సిపిఐ కార్యాలయం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసఫ్, మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యేసురత్నం, స్వామిలు ముఖ్య అతిథులుగా పాల్గొని సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం ఒక గొప్ప మేధావిని, పోరాట నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ హరినాథరావు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, మాజీ సహాయ కార్యదర్శి దుర్గయ్య, నాయకులు నరసింహారెడ్డి, సహదేవ రెడ్డి, శ్రీనివాస్ చారి, కే వెంకటేష్, డప్పు రామస్వామి, ప్రజానాట్యమండలి కార్యదర్శి బాబు, ఇమామ్, కృష్ణ, నరసింహ, జానకిరామ్, నరేష్ పాల్గొన్నారు.



# ఘనంగా వివేకానంద డిగ్రీ, జూనియర్ కళాశాల ఫ్రెషర్ డే వేడుకలు

- అంకితభావంతో చదువుకుంటే మంచి భవిష్యత్తు
- కళాశాల ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి
- విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి
- చేవెళ్ల ఎస్ఐలు బి.శిరీష, వి.శిరీష




**చేవెళ్ల, ఆగస్టు 23 (జనంసాక్షి):** విద్యార్థులు శ్రద్ధగా అంకితభావంతో చదువుకుంటే భవిష్యత్తులో తాము అనుకున్నది సాధించవచ్చు అని కళాశాల ఛైర్మన్ దేవర వెంకటరెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు కేజీఆర్ గార్డెన్ లో కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. డిగ్రీ, జూనియర్ సీనియర్ విద్యార్థులు కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా ఆహ్వానం పలికారు. ఫ్రెషర్స్ డే కార్యక్రమం వివిధ రకాల వినోద కార్యక్రమాల మేళవింపు ఎంతో ఉత్సాహం, కేరింతల నడుమ జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు డ్యాన్సులు, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ దేవర వెంకట్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు చెందుతున్నప్పటికీ ఇప్పటినుండి భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకుని కష్టపడి చదువుకుంటేనే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి ఆకాంక్షించారు. అనంతరం చేవెళ్ల ఎస్ఐలు బి.శిరీష, శిరీషలు మాట్లాడుతూ. ..మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని, చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు.నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ కు అలవాటు పడిన యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాటి దుష్ఫలితాలు బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో ఆశలతో పెంచి పెద్ద చేశారని, విద్యే లక్ష్యంగా ముందుకు సాగి, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీకాంత్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ డివిజన్‌నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారులి



**కాపుర ఆగస్టు 23 (జనంసాక్షి):** ఏఎస్ రావు నగర్ డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు అన్నారు. శనివారం స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని సుబ్రమణ్య నగర్ లో 64 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు , స్రాం వాటర్ డ్రైన్ అలాగే 27 లక్షల రూపాయల నిధులతో శశికాంత్ నగర్ లో అలాగే 13 లక్ష రూపాయల నిధులతో అనుపురంలో 17.50 లక్షల రూపాయల నిధులతోలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి డి ఈబాల కృష్ణ, ఏ.ఈ కీర్తి రెడ్డి ,మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, రహీం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా రంగంలో మరో మైలురాయిని అధిగమించిన గురు నానక్ యూనివర్సిటీ




**ఇబ్రహీంపట్నం, 23 ఆగస్టు (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ యూనివర్సిటీ, తన విద్యా ప్రస్థానంలో మరో కీలక మైలురాయిని సాధించింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందిన నూతన న్యాయ కోర్సులు బిఎ ఎల్ఎల్‌బి (5 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం) ఎల్.ఎల్.బి. (హానర్స్) (3 ఏళ్ల ప్రోగ్రాం) ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటించింది. ఈ కోర్సులు విద్యార్థులకు నాణ్యత విద్యా, ప్రాక్టికల్ శిక్షణ నైతిక విలువలపై దృష్టి సారించేలా రూపొందించబడ్డాయని న్యాయ రంగంలో కెరీర్ ఆరంభించాలనుకునే యువతకు ఇది ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుందని యాజమాన్యం తెలియచేసింది. యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌లా ఏర్పాటు ద్వారా, నాణ్యమైన న్యాయ విద్యను అందించడంపై యూనివర్సిటీ యొక్క అంకితభావాన్ని మరింత బలపరుస్తోంది. ఇది పరిశోధన సంస్కృతి పెంపొందించడానికి, విద్యార్థులను న్యాయవాదులు, కార్పొరేట్ న్యాయ నిపుణులు, న్యాయాధికారులు న్యాయ రంగంలో నాయకులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని తెలియచేసారు.ఈ సందర్భంగా గురు నానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ బీ వైస్ ఛాన్సలర్‌డా. హెచ్.ఎస్. సైనీ, యూనివర్సిటీ రెక్టర్ డా.సి. కలైరాసోన్, రిజిస్ట్రార్ డా.విశాల్ వాలియా, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ధన్యవాదాలు తెలియ చేస్తూ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తమ యూని వర్సిటీ ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన విద్యా, సమగ్ర విద్యార్థి అభివృద్ధిపై అభివృద్ధిశీల విద్యద్వా రాదేశ నిర్మాణంపై విశ్వవి ద్యాలయం నిబద్ధతను పునరుద్ఘాటించారు.

ఈ ఆవిష్కరణ, గురునానక్ యూనివర్సిటీ 24 సంవత్సరాల విద్యా ప్రావీణ్యాన్ని ఆధునిక వృత్తిపరమైన కోర్సులతో మిళితం చే స్తూ, న్యాయ రంగంలో కొత్త మార్గాలను అన్వేషి ంచాలనుకునే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

# సీపీఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలి



**చేవెళ్ల, ఆగస్టు 23 (జనంసాక్షి):** ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గణపురం సురధీర్ తెలిపారు. శనివారం చేవెళ్ల మండల డిప్యూటి తహసీల్దార్ రాజేంద్రకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆద్వర్యంలో వినతి పత్రం అందిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత 2004 సంవత్సరంలో సీపీఎస్ విధానం అమలోకి వచ్చిన సీపీఎస్ విధానంను తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా సీపీఎస్ విధానం తొలగించి పాత పెన్షన్ పథకం అమలు పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు మోర లక్ష్మణ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్రెడ్డి, వెంకటేశ్ గౌడ్, నాయకులు రమణారెడ్డి, దయాకర్ రెడ్డి, శ్రీకాంత్ ఉన్నారు.

# పేద ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు సురవరం సుధాకర్ రెడ్డి

- సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్



**కొడంగల్ ,ఆగస్టు23 (జనంసాక్షి):** పేద ప్రజల కోసం, కార్మికులు కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ లు అన్నారు, అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల శనివారం కోడంగల్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ పార్టీ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ సభ్యుడి నుండి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు, పేద ప్రజల కోసం కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహానీయుడని కొని యాడారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు నల్గొండ ఎంపీగా కొనసాగారని, అనేక సమస్యలపై పార్లమెంట్ ల్లో గళం విప్పిన మహానీయుడు అని అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తుది శ్వాస ఉన్నంత వరకు పేద ప్రజల కోసం పోరాడిన మహానీయుడన్నారు,సీపీఐ ఒక మహానీయుని కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. చనిపోయిన కూడా సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకా యాన్ని గాంధీ ఆసుపత్రికి దానం చేసి తన శరీరం కూడా విద్యార్థులకు ఉపయోగపడేందుకు ఇవ్వడం చాలా గొప్ప విషయం అన్నారు, ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ హకీమ్.లాలయ్య.హఫీజ్ షాకీర్.అంజమ్మ. ఆశమ్మ. అశోక్. నర్సిములు. రాజు నాయక్, భీములు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ మాడ్గుల పెంటమ్మ మృతి

- పరామర్శించిన ప్రజా ప్రతినిధులు
- మృతురాలి కుటుంబానికి రూ,30 వేలు ఆర్థిక సహాయం అందించిన తడిసిన భూపాల్ రెడ్డి,తడిసిన బ్రదర్స్



**తలకొండపల్లి ఆగష్టు 23(జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపిటీసి మాడ్గుల పెంటమ్మ(75) అనారోగ్యంతో శనివారం అకాల మరణం పొందారు.ఈ విషయం తెలుసుకున్న తడిసిన భూపాల్ రెడ్డి,తడిసిన బ్రదర్స్ నరేష్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,లు మృతురాలు పెంటమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేసిందని,వారి మృతి తీరని లోటు అని అన్నారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అనంతరం తక్షణ సహాయంగా పెంటమ్మ తనయుడు రామస్వామి,కి రూ,30 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బారసా నాయకులు తడిసిన కృష్ణారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు తూర్పు శ్రీను,రామస్వామి,శ్రీరామ్ రెడ్డి,తడిసిన భాగ్యమ్మ,శారదమ్మ,మమత,కాలే కృష్ణ,రాంచంద్రయ్య,జాజాల నరేష్, చంద్రారెడ్డి,బాల్ జంగయ్య,తుడుం నరసింహ,బసవ లింగం, బాలయ్య,నాయకులు,కార్యకర్తలు,బంధువులు, ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ రవికుమార్ తల్లిని పరామర్శించిన మైనంపల్లి



**మల్కాజిగిరి, ఆగస్టు 23 (జనంసాక్షి):** మల్కాజిగిరి సీనియర్ జర్న లిస్ట్ రవి కుమార్ తల్లి మన్నెమ్మ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,శనివారం ఆమె ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మన్నెమ్మకు ధైర్యం చెప్పి, యశోద హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి నాణ్యమైన వైద్యం అందిం చాల ని కోరారు. రవికుమార్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని మైనంపల్లి హామీ ఇచ్చారు. మానవత్వంతో ముందుకు వచ్చి వైద్యులతో మాట్లాడి మైనంపల్లిపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. రవికుమార్ తల్లిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు

- విఎస్. బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**కాప్రా ,ఆగస్టు 23 (జనంసాక్షి) :** సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ అన్నారు.సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని సీపీఐ కార్యాలయం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ వద్ద సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ సురవరం ఆరోగ్యం క్షీణించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారన్నారు. సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త తెలియడంతో సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారన్నారు.ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతరం కాలంలో ఎస్‌ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.




సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ.దామోదర్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ సభ్యులు జీ. లక్ష్మీ నారాయణ, మిరియాల సాయిలు, శ్రీనివాస్, స్వామిదాస్, రాజు, బంగారయ్య, యాకూబ్, ఐలయ్య, పాపయ్య, నాగేష్, దాసు, రామారావు,నదీమ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత మహిమామిత్తురాలు కట్ట మైసమ్మ తల్లి

- ఘనంగా శ్రావణమాసం సమప్తి కార్యక్రమం
- శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం
- అమ్మవారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యవిఠల్ నాయక్



**తాండూరు ఆగస్టు 23(జనంసాక్షి):** పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ లో కొలువుదీరిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఘనంగా శ్రావణమాసం సమప్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పోలా అమావాస్య పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించిన సమప్తి కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్య విఠల్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్త్యవిఠల్ నాయక్ మాట్లాడుతూ అమ్మవారు అత్యంత మహిమగల దేవత అని అన్నారు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్నారని పేర్కొన్నారు. హిందూ బంధువులందరూ కూడా శ్రావణమాసం నెల రోజుల పాటు నియమనిష్టాలు భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంట్లో జరుపుకుంటారని అన్నారు. అదేవిధంగా రాబోవు వినాయక చవితిని కూడా హిందూ బంధువుల ందరూ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలకు పైగా ఆలయంలో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అల్లంపల్లి ప్రకాష్ కుటుంబ సభ్యులు, నరసింహులు కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఆ కుటుంబం పై శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్, నరేష్,నవీన్ కంఠం,సుధాకర్, అంజిలయ్య, పాపయ్య, ఆలయ అర్చకులు చంద్రకాంత్ స్వామి పాల్గొన్నారు.

# విత్తన గణేశ మూర్తిలను పంపిణీ చేస్తోన్న ఫ్రీడమ్ ఆయిల్

- 10 వేల పర్యావరణ అనుకూల విత్తన గణేశ మూర్తిలతో కూడిన పెట్టెలను పంపిణీ

**ఖైరతాబాద్, ఆగస్ట్ 23 (జనంసాక్షి) :** ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ ను విక్రయిస్తుండటంతో పాటుగా శుద్ధి చేస్తోన్న జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్(జీఈఎఫ్ ఇండియా) స్థిరమైన, పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించే ప్రయత్నాలలో భాగంగా 10 వేల పర్యావరణ అనుకూల విత్తన గణేశ పెట్టెలను పంపిణీ చేయనుంది. వాతావరణ మార్పుల యొక్క వైపరీత్యాల గురిం చి ప్రజలు అవగాహన పొందుతున్నారు. పర్యావరణ అనుకూల గణేశుడిని పూజించడం ద్వారా స్థిర మైన పద్ధతిలో మతపరమైన వేడుకలను వేగంగా స్వీకరిస్తున్నారు, ఎందుకంటే ఈ తరహా విగ్రహాల నిమజ్జనం నీటి వనరులపై ఎటువంటి ప్రతికూల ప్రభావాన్ని చూపదు. ఈ పర్యావరణ అనుకూల విధానాలను ప్రోత్సహించడానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ హైదరాబాద్‌లో 5 వేల పర్యావ రణ అనుకూల విత్తన గణేశ పెట్టెలను, బెంగళూరులో 5 వేల పర్యావరణ అనుకూల విత్తన గణేశ పెట్టెలను పంపిణీ చేయనుంది. నగరంలోని రిడ్జ్ టవర్స్, మై హోమ్ జ్యువెల్, వన్




సిటీ, సాయి మిత్రా టవర్స్, కృష్ణకుంజ్ గార్డినియా, మలేషియన్ టౌన్‌షిప్స్ రెయిన్ ట్రీ పార్క్, స్వాన్‌లేక్ అపార్ట్‌మెం ట్స్, రెయిన్‌బో విస్టా, జనప్రియ మెట్రోపోలిస్ అపార్ట్‌మెంట్స్, శాటిలైట్ అపార్ట్‌మెంట్, వెర్టెక్స్ ప్రైమ్, రెయిన్‌బో విస్టాస్ రాక్ గార్డెన్-1, 2 మొదలై న అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లకు పర్యావరణ అను కూల విత్తన గణేశుడిని పంపిణీ చేయడానికి సిద్ద మైన వాహనాలను ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ మార్కెటింగ్ డిజిఎం, చేతన్ పింపాల్‌ఖుటే జెండా ఊపి ప్రారంభించారు.

## అంగరంగ వైభవంగా ఎన్కతల

### శనేశ్వర స్వామికి తైలాభిషేకాలు

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- ఆలయ ఈవో వి నరేందర్



**మోమిన్ పేట ఆగస్టు 23 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో శనివారం శని అమావాస్య పురస్కరించుకొని సద్గురు శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో శ్రీ శనేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా భక్తులు తైలాభిషేకాలు నిర్వహించారు. శని అమావాస్య శని త్రయోదశి శనేశ్వర స్వామికి అతి ప్రీతి అయిన రోజులని భక్తుల నమ్మకం. ఈ రోజులలో శనీశ్వర స్వామికి నల్ల నువ్వుల నూనె, నల్లని గుడ్డతో తైలాభిషేకాలు నిర్వహిస్తే భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. శనివారం శని అమావాస్య రావడంతో ఉదయం నుండే వేలాది సంఖ్యలో భక్తులు దూర ప్రాంతాల నుండి తరలి వచ్చారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయ దేవాదాయ శాఖ ఈవో భక్తులకు అన్నదాన కార్యక్రమముతో పాటు త్రాగునీటి వసతిని కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జంగకుండా వికారాబాద్ జిల్లా పోలీసులు సహకరించినట్లు ఆలయ ఈవోవి నరేందర్ తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు అవస్థలు పడ్డారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

- సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్



**నిజాంపేట్ ఆగస్టు 23(జనంసాక్షి):** ఒక తరం నిరంతరం కమ్యూనిజం కోసం పోరాడిన వ్యక్తి కమ్యూ నిస్టు పార్టీ యోధుడు మార్స్ మార్క్స్ ఇజాన్ని ఆవహించిన గొప్ప మేధావి సురవరం సుధాకర్ రెడ్డి ఆయన మరణం కమ్యూనిస్ట్ పార్టీకి, వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటని భారత కమ్యూనిస్ట్ పార్టీ బాచు పల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు. కుతుబుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ ఆధ్వర్యంలో పలుచోట్ల సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు కమ్యూనిస్టు సూత్రాలని పటించిన అనుభవశాలి నేటి తరం యువతకు మార్గదర్శకుడు కామ్రేడ్ సుధాకర్ రెడ్డి అని అన్నారు. ఆయన మాట నేటి తరానికి ఒక తూట అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా అలాగే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి పని చేశారని అన్నారు. రెండుసార్లు ఉమ్మడి నల్గొండ ఎంపీగా చేసి నిరంతరం పేద ప్రజలకు కోసం సమసమాజ స్థాపన కోసం పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిజానికి తీరని లోటని అన్నారు. వారి ఆశయాసాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, విప్లవ వీరుడా అందుకో విప్లవ జోహార్లు అని అన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ యాదయ్య, టి.దస్తగిరి, శ్రీను, పాల్గొన్నారు.

## నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన ఇండస్ వ్యాలీ విద్యార్థులు



**కొడంగల్, ఆగస్టు23 (జనంసాక్షి):** ఇండస్ వ్యాలీ స్కూల్ విద్యార్థులకు నీటి శుద్ధి అంశం పై అవగా హన కలిగించడం జరిగింది. కొడంగల్ పట్టణం లో గల మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్లోరైడ్, ఐరన్ వంటి ఖనిజాల సాంద్రత ఎక్కువగా ఉన్న నీటిని త్రాగడం వల్ల రకరకాల వ్యాధులు సంక్రమిస్తాయని, కావున శుద్ధి చేసిన నీటిని త్రాగటం ద్వారా జీవన ప్రమాణాలను పెంచుకోవచ్చు అన్నారు. తెలంగాణలో ప్రధానంగా కృష్ణ, గోదావరి నదులు ప్రవహిస్తున్నాయని, ఆ నీటిని మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసి, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిఇఇ శశాంక్ మిశ్రా, ఏఈలు హర్షిత్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు అందజేసిన ధాత శేఖర్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** పూడూరు లోని హనుమాన్ దేవాలయంలో ప్రతి అమావాస్య రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి శామీర్ పేట్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మంచాల శేఖర్ స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులు అందజేశారు. 100 స్టీల్ ప్లేట్స్, 50 స్టీల్ గ్లాసులను పూడూరు హనుమాన్ ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆలయానికి స్టీల్ ప్లేట్స్, స్టీల్ గ్లాసులు అందజేసిన మంచాల శేఖర్ ను ఆలయ నిర్వాహకులు అభినందించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం



**మొయినాబాద్ ఆగస్టు 23 (జనంసాక్షి):** రక్తదానం ప్రాణదానంతో సమానం అని ముఖ్యంగా యువత రక్తదాన శిబిరాలలో పాల్గొని ఆపదలో ఉన్నవారికి ఆదుకునే వారుగా నిలవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారము హిమాయత్ నగర్ సమీపంలోని చిలుకూరు ఓం శాంతి నిలయంలో రక్తదాన శిబిరాన్ని ఆలయ ఇన్చార్జి లక్ష్మి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి వారి సౌజన్యంతో రక్తదాన శిబిరంను ప్రజాపిత బ్రహ్మకుమారి పూర్వ వ్యవస్థాపకరాలు అయినా దాది ప్రకాష్ మని దివ్య స్మృతి దినోత్సవం సందర్భంగా ఈ శిబిరాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలంగాణ తిరుపతిగా పేరు పొందిన చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశంలో ప్రమాదాలు సంఘటనలు చేసుకొని గాయాలపాలై రక్తం పోగొట్టుకున్న వారికి ప్రాణాలు కాపాడుకునేందుకు ఇలాంటి రక్తదానం చేసి వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని వారన్నారు. ఓం శాంతి నిలయంలో మానవుని మనుగడకు మనశ్శాంతి లభిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఓం శాంతి లక్ష్మి మాట్లాడుతూ...ఓం శాంతికి ప్రపంచ దేశాలకు కేంద్ర బిందువు కౌంటర్ రాజస్థాన్ అని అన్నారు. ప్రపంచ దేశాలలో ఓంశాంతి ఓం శాంతి కేంద్రాలు ఎన్నో కొనసాగుతున్నాయని అన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రపంచ దేశాలలోని అన్ని కేంద్రాలలో రక్తదాన శిబిరాలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ రక్తదాన శిబిరం 25వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారి పూర్వ వ్యవస్థాపకురాలు దాది ప్రకాష్ మాని దివ్య స్మృతి దినోత్సవం పండుగలాగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా ఈ రక్తదాన శిబిరాన్ని ఆగస్టు 17న ప్రారంభించడం జరిగిందన్నారు. దేశంలో 6000 కేంద్రాలు ఉండగా ప్రపంచ దేశాలలో ఎన్నో కొనసాగుతున్నాయని తెలిపారు. బ్రహ్మకుమారి పేరుతో ప్రజలకు మనశ్శాంతి కలిగించేందుకు ఆరోగ్యంగా ఉండేందుకు ఎన్నో నేర్పించడం అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి, చిలుకూరు ఇన్చార్జి లక్ష్మి, విజయ,నరసింహ చారి, జ్ఞానేశ్వర్, దేవి, సంతోష్, రాజు, తిరుపతిరెడ్డి,రమేష్ లతో పాటు పార్టీ నాయకులు టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, పల్లగొల్ల అశోక్ యాదవ్, కొత్తపల్లి కృష్ణారెడ్డి, సదానందం గౌడ్, శంకర్, సురేష్, పాల్గొన్నారు.



## దాశరథి రంగాచార్య జయంతి వేడుకలు

**కొడంగల్ ఆగస్టు23 (జనంసాక్షి):** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్ లో నేడు కళాశాల తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో దాశరథి రంగాచార్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, దాశరథి రంగాచార్య వేదాలను తెలుగులోకి అనువదించిన మేధావి అని,అయన గొప్ప సాహితీ వేత్తయే గాక అలుపెరుగని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కూడా అని అన్నారు. ఆనాడు సమాజంలో నెలకొన్న అసమానతలను, అణిచి వేతలను ధైర్యంతో ఎదిరించిన అభ్యుదయ అని తెలిపారు. విద్యార్థులు దాశరథి రంగాచార్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ టి.రాంబాబు, ఆర్. శ్రీనివాస్, ఎన్. రవీం దర్ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన,ఏఎంసి వైస్ చైర్మన్ సాయిని నారాయణ రెడ్డి



**పెద్దేముల్ ఆగస్టు23(జనంసాక్షి):** మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కోట్ పల్లి ఎఎంసి వైస్ చైర్మన్ సాయిని నారాయణ రెడ్డి. పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ ఇమామ్, కొన్ని రోజుల నుండి అనారోగ్య బారిన పడ్డాడు. ఆయన గురూవారం మృతి చెందారు. మొహమ్మద్ ఇమామ్ మృతి విషయాన్ని సాయిని నారాయణ రెడ్డి యువసేన ద్వారా తెలుసుకున్నరు. శనివారం మృతుడు ఎండి ఇమామ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఆయన వెంట మంబాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి మైపూస్ నర్సింలు.మల్ల.గౌస్. షేక్ మొజోద్దీన్. పల్లె నాగేందర్. పీటర్ యాదప్ప ఎండి తాజుద్దీన్ తాడి అంజలి అప్ప రాములు ఎల్లప్ప మమ్మద్ పాల్గొన్నారు.

# రజక సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం



**హయత్ నగర్, ఆగస్టు 23 (జనంసాక్షి):** హయత్ నగర్ పాత గ్రామం లోని వార్డ్ కార్యాలయం సమీపం లో దాదాపు 30 లక్షల రూపాయల వ్యయం తో నిర్మిస్తున్న రజక సంఘం భవన నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు రజక సంఘం భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయాని వారు తెలిపారు. అందులో భాగంగా బోర్ వెయ్యడం జరుగుతుందని, గత నాలుగున్నర సంవత్సరాలుగా హామీలకు అనుగుణంగా డివిజన్ అభివృద్ధి చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. త్వరలోనే అనుమగల్ లో అభ్యుదయ యువ జన సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, రజక సంఘం సంక్షేమ సంఘం సభ్యులు బండారి రవీందర్, బండారి హరీష్, బండారి ప్రవీణ్, పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగస్టు 23 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని రంగనాయకుల గుట్టలో గురువారం ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో అగ్నిప్రమాదం జరిగిందని, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి సమాచారం రావడం తో వారు అగ్ని ప్రమాదం జరిగిన ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఘటనకు సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ బాధిత కుటుంబానికి 5,000 రూపాయలు నగదు సహాయం అందజేశారు. గ్యాస్ కంపెనీ ద్వారా ఇన్సూరెన్స్ వచ్చే విధంగా సంబంధిత సిబ్బందితో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మొగులయ్య, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



**కేశంపేట, ఆగస్టు 23 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రంగు శంకర్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగు శంకర్ ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసారు. శంకర్ కుటుంబానికి పార్టీ తరఫున అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్,నాయకులు రావుల పెంటయ్య, అల్లే గణేష్, అంజయ్య గౌడ్, గోవిందు గోపాల్ పాల్గొన్నారు.

## వాసవి వెల్ఫేర్ ఆధ్వర్యంలో విజయవంతంగా అమావాస్య అన్నదానం



**రాజేంద్రనగర్, ఆగస్టు23(జనంసాక్షి):** మణికొండ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని, వాసవి అసోసియేషన్ అధ్యక్షులు ఓలం యాదగిరి అన్నారు. శనివారం మధ్యాహ్నం వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం నందు నిర్వహించారు. గత రెండు సంవత్సరాల నుండి అమావాస్య అన్న ప్రసాద సేవతో అధిక సంఖ్యలో మణికొండ వాసులు వినియోగించుకున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని వడ్డించారు.

## పట్టణ సమస్యలు పరిష్కరించండి సారూ

- మున్సిపల్ కమిషనర్ యాదగిరికి వినతిపత్రం
- బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం



**తాండూరు అగస్టు 23(జనంసాక్షి):** పట్టణంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ యాదగిరి నిమర్యాద పూర్వకంగా కలిసి పట్టణ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం మాట్లాడుతూ రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల దగ్గర సుచి శుభ్రత సైనిటైజేషన్ , రోడ్లపై గుంతలను పూడ్చాలని కోరారు. అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. చీకటికీ ఉండడంతో వీధి కుక్కలు అసాంఘిక కార్యక్రమాలకు కోనసాగిస్తున్నారు. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన వీధి దీపాలను పునరుద్ధరించాలని కోరారు. అదేవిధంగా పట్టణంలోని కొన్ని వార్డులలో నీరు సమయపాలన లేకుండా వారంకు ఒకసారి అది కూడా ఏ సమయంలో వస్తుందో తెలియకుండా ఉంది. కాబట్టి రానున్న గణపతి చవితి పండగలు మొదలవుతాయి కాబట్టి అన్ని వార్డులలో వీధిలైట్లు, డ్రైనేజీ, శానిటైజేషన్, రోడ్లపై గుంతలను పూడ్చివేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ లు అంతారం లలిత, బాలప్ప,మరియు బంటారం భద్రేశ్వర్, బొపి సురేష్ పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ ప్రహ్లాద్ జాదవ్ అంతారం కిరణ్ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు చాకలి బిచ్చప్ప ఉన్నారు.

## కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి ఆకాల మరణం పార్టీకి తీరని లోటు



**రాజేంద్రనగర్,ఆగస్టు23(జనంసాక్షి):** కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆకాల మరణం దిగ్భ్రాంతి కలిగించిందని, ఆయన మరణం పార్టీకి తీరని లోటనీ సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులతో కలిసి జంగయ్య నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పుస్తకాల నర్సింగరావు పానుగంటి పర్వతాలు కె.రామస్వామి, ఓరుగంటి యాదయ్య, బి.జంగయ్య పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణమహోత్సవం



**మొయినాబాద్ ఆగస్ట్ 23 (జనంసాక్షి) :** గోవింద నామస్మరణతో కనక మామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మారుమోగింది. భక్తులు రెండు చేతులతో మొక్కుతూ..గోవిందా హరి గోవిందా నామస్మరణ స్మరిస్తు వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని కన్నుల పండుగగా తిలకించారు. శనివారం మండల పరిధిలోని కనకమామిడి వెంకటేశ్వ స్వామి దేవాలయంలో శ్రావణమాసం చివరి శనివారంతో పాటు పోలాల అమావాస్య సందర్భంగా సురంగల్ తాజా మాజీ సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి దంపతులు వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు, ఆలయ పూజారులు కళ్యాణ మహోత్సవాన్ని మంత్రో చరణల మధ్య వైభవంగా నిర్వహించి కళ్యాణమహోత్సవంలో మంగళసూత్రాన్ని భక్తులందరికి చూపుతూ కళ్యాణ మంత్రోచరణాలను వెదించారు. అనంతరం స్వామి వారికి నూతన వస్త్రాలు, పండ్లు, తలంబ్రాలు సమర్పించి పూలమాలలతో వేధ పండితులు నృత్యాలు చేసి స్వామి వారికి శ్రీదేవిభూద విలకు సమర్పించారు. దీంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మారుమోగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ చైర్మన్ కొండా లక్ష్మికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పూజారులు, వేధపండితులు ఘనంగా నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు స్వామి వారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో జంటనగరాలతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.



కాప్రా (జనంసాక్షి): యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రేగళ్ల సతీష్ రెడ్డి తల్లి రేగళ్ల లక్ష్మి మోకాల్ల నొప్పితో బాదపడుతూ ఈసిఐఎల్ లోని సూర్య ఆసుపత్రిలోచికిత్స తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి లక్ష్మిని పరామార్శించారు. ఆమె అరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కున్నారు. లక్ష్మి కి మేరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గ సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల ను పూజిద్దాం - పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ఆగస్టు 23 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజిస్తే బాగుంటుందని, తద్వారా ఓవైపు ఆధ్యాత్మిక చింతన, మరోవైపు పర్యావరణ పరిరక్షణ రెండు లభిస్తాయని రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈమేరకు హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శనివారం పిఎసి చైర్మన్ అరికెపూడి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెూ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ఆధ్వర్యంలో దాదాపు 6వేల మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ఈ క్రమంలో వివేకానంద నగర్ లోని అరికపూడి నివాసంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి గాంధీ ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాధ్యత తీసుకోవాలని, హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో 6 వేల మట్టి వినాయకుల ప్రతిమలు పంపీణీ చేయడం అంత సులువు కాదని, ఇది ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. గత 10 సంవత్సారాలుగా హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయకుల పంపీణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడంపట్ల ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్ కుమార్ ను చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినదించారు. వినాయక ప్రతిమలను చేసేది మట్టితో అలకరించేది ఆకులతో, పూజించేది పూలతో, నిమజ్జనం చేసేది నీటితో గణపతి అంటే ఆకృతి కాదు, ప్రకృతి మన సనాతన సంస్కృతి అని ఈ సందర్భంగా అరికెపూడి తెలియజేశారు. 'మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం - చెరువులను కలుషితం కాకుండా కాపాడుకుందాం' అనే నినాదం ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని, వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా గాంధీ విజ్ఞప్తి చేశారు. మట్టి గణపతులను పూజించే విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికీ అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అరికపూడి గుర్తు చేశారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని సమాజ హితంకోసం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పూజించాలని ఆయన సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయని, పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని, కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించాల్సిన బాధ్యతను ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, మొక్కే శ్రీరామ రక్ష అని, మొక్కలు నాటడం మనందరి సామాజిక బాధ్యత అని, నాటిన మొక్కలను సంరక్షించడం మనందరి ప్రాథమిక బాధ్యతగా పిఎసి చైర్మన్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ మరియు నాయకులు సంజీవ రెడ్డి, మంత్రి ప్రగడ సత్యనారాయణ, ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, అష్రాఫ్, శోభన్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**- సామిడి శేఖర్ రెడ్డి**



**హయత్ నగర్, ఆగస్టు 23 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం పట్ల చింతిస్తూ, సిపిఐ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సురవరం, ఉమ్మడి రాష్ట్ర సిపిఐ కార్యదర్శిగా, నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నత శిఖరాలను అధిరోహించారని వారు కొనియాడారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప నాయకుడని వారు గుర్తు చేసుకున్నారు. పేద ప్రజల కోసం తుది శ్వాస వరకు ఆయన చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు ఆదర్శనీయమన్నారు. అటువంటి మహా నాయకుడి చరిత్రను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చి, ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కర్ణే సుజాత, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, శాఖా కార్యదర్శులు సరిత, అరుణ, పారిజాత, పాల్గొన్నారు. నివాళులర్పించారు.

## నింగికెగసిన ఎర్ర సూరీడు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు

- **సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి**



**చేవెళ్ల, ఆగస్టు 23 (జనంసాక్షి):** కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే.రామస్వామి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి మాట్లాడుతూ...సిపిఐ అగ్ర నాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు ముగింపుజరుగుతున్న సమయములో శుక్రవారం రాత్రి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సురవరం సుధాకర్ రెడ్డి 1960లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమంలో రాజకీయ రంగ ప్రవేశం చేసి,1964-72 రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా, జాతీయ అధ్యక్షులుగా విద్యార్థి ఉద్యమాన్ని ఉమ్మడి రాష్ట్రంలోను, జాతియా స్థాయిలో అత్యున్నత శిఖరానికి తీసుకుపోయారు. 1972-78 వరకు ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ, కార్యదర్శివర్గ సభ్యులుగా, 1997 లో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, 2000 లో కార్యదర్శిగా, 2010 లో జాతీయ సహాయ కార్యదర్శిగా, 2012లో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ..అనారోగ్య కారణాలతో 2019 లో స్వచ్ఛందంగ విరమించుకున్నాడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంప్రభులింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, సిపిఎం డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి మల్గారి సత్తి రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే.శ్రీనివాస్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి మక్బూల్, సుధాకర్ గౌడ్, వడ్ల మంజుల, మహిళా సంఘం మండల కార్యదర్శి లలిత, వెంకటమ్మ, యశోద, అంజిరెడ్డి, యాదగిరి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మంటపంలో బాలగంగాధర తిలక్ శివాజీ ఫోటోలు ఏర్పాటు చేయాలి

**తాండూరు అగస్టు 23(జనంసాక్షి) :** వినాయక మంటపంలో బాలగంగాధర తిలక్ శివాజీ ఫోటోలు ఏర్పాటు చేయాలని హిందూ ఉత్సవ కేంద్ర సమితి సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి దేవగారి రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలు సిద్ధమవుతున్న తరుణంలో వినాయక మండపాలలో డెకరేషన్ భాగంగా ప్రతి వినాయక మంటపంలో శ్రీ బాలగంగాధర తిలక్ మరియు చత్రపతి శివాజీ మహారాజ్ ఫోటోలు ఉండేలాగా చూసుకోవాలన్నారు చత్రపతి శివరాజీ మహారాజ్ హిందూ రాష్ట్ర సాధన కొరకు ప్రయత్నం చేస్తున్న సమయంలో ప్రజలందరిని ఏకం చేయడానికి గణపతి ఉత్సవాలు చాలా ఉపయోగపడ్డాయి. అలాగే స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించడంలో భారతీయులందరినీ ఏకం చేయడంలో కూడా గణపతి ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యత



సంచరించుకున్నాయి .ఈ తరం పిల్లలకు తెలుప చేయడం మన బాధ్యత కావున వినాయక మండపాలను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు అక్కడ మనము ఏర్పాటు చేసిన బాలగంగాధర తిలక్ ఫోటో శివాజీ మహారాజ్ ఫోటోలు కనపడటం వల్ల ఎందుకు ఈ ఫోటోలు పెట్టారు. అంటే గత చరిత్ర ఈ తరం వాళ్లకు తెలుస్తుంది.

దానితోపాటు మన భారతీయులందరూ కలసి ఉండాలి అనే స్ఫూర్తి కలిగించే దానికి మండపాలు ఉపయోగపడతాయి .అలాగే ప్రతి పిల్లల్లో ఒక చత్రపతి శివాజీ మహారాజ్ మరియు బాలగంగాధర్ తిలక్ ఉండాలని తెలిపే వాళ్ళమవుతామన్నారు. మన సనాతన ధర్మాన్ని సాంస్కృతిని తెలిపే విధంగా గణపతి మండపాలను తీర్చిదిద్దేలా ఆధ్యాత్మికతను ఉట్టిపడే విధంగా చూసుకోవాలి. వీరిద్దరి ఫోటోలు ఏర్పాటు చేస్తారని మనస్ఫూర్తిగా కోరారు.



# హలో.. కర్షకా, ఛలో కలెక్టరేట్

## రైతు ఋణ మాఫీపై కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరిపై..

### ఏదులాబాద్ లోని డి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్లో రైతు ఋణ మాఫీ సాధన సమితి సమావేశం

**ఘట్కేసర్, ఆగస్ట్ 23 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సహకార సంఘంలో ఋణాలు పొందిన దాదాపు 1,200 మంది రైతులకు ప్రభుత్వం వెంటనే ఋణమాఫీ అమలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఘట్కేసర్ మున్సిపల్ ఏదులాబాద్ లోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం రైతు ఋణ మాఫీ సాధన సమితి సమావేశం జరిగింది. సమితి కన్వీనర్ కంట్లం గౌరిశంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సొసైటీ చైర్మన్ రాంరెడ్డి తో పాటు పలువురు డైరెక్టర్లు, మాజీ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని మాట్లాడారు.

రాష్ట్రప్రభుత్వం రుణమాఫీ చేసినట్టు ప్రకటించిందని అందరికీ రుణమాఫీ జరిగినట్టు సీఎం రేవంత్ సహా మంత్రులు చెబుతున్నారని, సొసైటీలో 1,200 మంది రైతులు మాత్రం తమకు రుణమాఫీ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, వ్యవసాయ కార్యాలయాలు, సొసైటీ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ. 2 లక్షలలోపు రుణం తీసుకున్నా తమకెందుకు మాఫీ కావడం లేదంటూ అధికారులను వారు ప్రశ్నించారు. ఆన్లైన్ సాంకేతిక కారణాలు చెబుతూ.. అధికారులు దాటవేస్తున్నా.. అన్నదాతలు మాత్రం అయోమయంలో పడ్డారు. ఋణ మాఫీ అవుతుందని ఎంతో ఆశతో ఉన్నారు. వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లింది. తమకు మాఫీ ఎందుకు కాలేదో తెలియడం లేదంటూ పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్, డైరెక్టర్లు మాత్రం మంత్రులను, అధికారులను కలిసి ఋణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేశామని చెబుతున్నారని ఇంకా ఎప్పుడూ అమలు చేస్తారని వాపోయారు. ఋణమాఫీ సాధన సమితి ద్వారా పార్టీలకతీతంగా రైతులు పోరాటం చేయాలని సందర్భంగా నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ట్రాక్టర్లలో వెళ్ళి వినతి సమర్పించి మాఫీ కోసం నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు. సొసైటీ డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, గోపు బాల్ రాజ్, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్, జేఏసి కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ సాయిరెడ్డి, దామోదర్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మురళి, సంజీవరెడ్డి, బిక్షపతి, నరేశ్, గోపాల్ రెడ్డి, వీరేశం, శ్రీనివాస్ గౌడ్, హరినాథ్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

## నిమజ్జనం సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేయండి : డిఎస్పీ బాలకృష్ణారెడ్డీ

**తాండూరు అగస్టు 23(జనంసాక్షి)** రానున్న వినాయక చవితి సంధర్భంగా వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరని డిఎస్పీ బాలకృష్ణారెడ్డీ పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ బాలకృష్ణారెడ్డీ



మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వేల్లడించారు.మంటపాల ఏర్పాటు కు విద్యుత్ శాఖ అనుమతితోనే మండపాలకు విద్యుత్ ను వినియోగించాలన్నారు..విద్యుత్ వైర్ల కింద మండపాలను ఏర్పాటు చేయవద్దని సూచించారు .మండపాల ఏర్పాటుకు ఐరన్ షీట్ల వినియోగం దగదన్నారు.గణేష్ ఉత్సవాల సమయంలో వర్షాలకు అవకాశం ఉన్నందున విద్యుత్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండపాలను రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదన్నారు.నిమజ్జనం తరువాత మండపాలను ఒకటి..రెండు రోజులలో తొలగించాలన్నారు.చాలా చోట్ల రోడ్ల మీదనే మండపాలను రోజుల తరబడి ఉంచి ట్రాఫిక్ అంతరాయం సృష్టిస్తున్నారు.మండపాల నిర్మాణంకు రోడ్లపై తవ్విన గోతులను ఉత్సవ సమితిలు పూడ్చివేయాలి.రోడ్లపై గోతుల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.మండపాలలో మైక్ ను రాత్రి 10 గంటల తరువాత ఆపేయాలి.ఉత్సవ సమితిలు తమ ప్రతినిధులకు ఐడి కార్డులను అందించేలా చూడాలి.నిమజ్జనం సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేయండి.అర్ధరాత్రి కాకుండా వెలుతురు ఉండగానే నిమజ్జనంకు విగ్రహాలను తరలించాలన్నారు. నిమజ్జనం వేడుకలను మహిళలు..చిన్నపిల్లలు చూసేందుకు అవకాశం కల్పించాలి.అవకాశం ఉన్న ప్రతిచోట మట్టి గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని తెలిపారు.

# ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కొంపల్లి సుచిత్ర ఆగస్టు 23 (జనం సాక్షి) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నానని వారు మాట్లాడారు

# ఏ సమస్య వచ్చినా ముందుంటాం



**మొయినాబాద్ జనం సాక్షి ఆగస్టు 23:** ఎల్కగూడ నుండి పెద్దమంగలరాం వెళ్లే దారి మరియు ఎల్కగూడ నుండి వీరణాపేట్ వెళ్లే దారులు చెట్లు రోడ్డు మీదకు రావడం వలన ప్రయాణికులకు ప్రమాదాలు జరగుతున్నాయి, ప్రయాణికుల ఇబంధులను గమనించిన ఎల్కగూడ నైట్ ఔట్ టీమ్ సభ్యులు అందరూ కలిసికట్టుగా సమాజానికి తమ వంతు సేవా చేయాలనే విద్దేశ్యంతో చిన్న కొమ్మలను గొడ్డలతో మరియు పెద్ద కొమ్మలను జీసీబీ సహాయం తో ప్రయాణికులకు ఎటువంటి హాని కలగకుండా ఉండడానికి శుభ్రం చేయడం జరిగింది. ఇందులో నైట్ ఔట్ టీమ్ సభ్యులు ప్రభాకర్, సుధాకర్,మహేష్, మహేందర్, యాదయ్య, రియాజుద్దీన్, విజయ్,సందీప్, మీనాజుద్దీన్, ప్రభు, లక్షన్, శ్రీనివాస్, మంజూర్, డి, ప్రభాకర్ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి ఎటువంటి ఇబందులు జరిగిన మా వంతు సహాయం చెయ్యడానికి మా ఎల్కగూడ నైట్ ఔట్ టీమ్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందని హామీ ఇస్తున్నాము.

# పీడిత జన బాంధవ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులు




**హయత్ నగర్, ఆగస్టు 23 (జనం సాక్షి) :** భారత కమ్యూనిస్టు యోధుడు, మాజీ పార్లమెంటు సభ్యులు, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం భారత శ్రామిక వర్గాలకు తీరని లోటని, వారి మృతి పట్ల తెలంగాణ అధ్యయన వేదిక సమన్వయ కర్త కట్టా భగవంత రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1955 విద్యార్థి దశ నుండి 2025 వరకు ఏడు దశాబ్దాల కాలం నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా, అణగారిన ప్రజానీక ప్రగతి కొరకు అవిరామ కృషిచేసిన ధీరుడని వారు అన్నారు. ఆయన అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా, అఖిల భారత యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా, అంచలంచలుగా ఎదిగి మూడు పర్యాయాలు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎంపికై, భారత రైతాంగ,కార్మిక వర్గాల పక్షాన చివరి కంటూ ఉన్నారని వారు పేర్కొన్నారు. వారి సేవలను కొనియాడుతూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అధ్యయన వేదిక సభ్యులు జి.అనసూయ, మల్లయ్య, బాలచందర్, గోవర్ధన్, కేశవరావు, జగన్మోహన్ రెడ్డి, జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి బస్సు రావడం లేదు





**జిల్లేడు చౌదరిగుడా (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగుడా మండల కేంద్రంలో కొద్దిరోజుల కిందట మోస్తారు వర్షాలు కురిశాయి. ఈ వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి బస్సులు రావడానికి ఇబ్బందికరంగా మారడంతో కళాశాలలకు పోయే విద్యార్థులు ఇళ్ల దగ్గరనే ఉండిపోయారు. అదేవిధంగా స్కూల్ విద్యార్థులు కూడా పాఠశాలకు పోకుండా ఉండిపోయారు. స్థానికులు కూడా ఏక్కడ వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆకాష్ పేర్కొన్నారు. శనివారం నాడు షాద్నగర్ ఆర్టీసీ డిపో డి.ఎం తో మాట్లాడి బస్సు పంపే విధంగా చూడాలని కోరారు. కొద్ది క్షణాల్లోనే డి.ఎం స్పందించి బస్సు జాకారం పంపించారు. ఇదే దారిలో చెగిరెడ్డి ఘనపూర్ గుంజలపాడు గ్రామాల మధ్య రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి వాటిని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ కోరారు.

# అంకుశాపూర్ రవితేజ రిసార్ట్‌లో సంకల్ప్

## ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్



**ఘట్కేసర్ ఆగస్టు, 23 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మునిసిపల్ అంకుశాపూర్ రవితేజ రిసార్ట్స్ లో ఏర్పాటు చేసిన సంకల్పు SANKALP (self business meeting) అనే కార్యక్రమం ముఖ్య అతిధిగా పాల్గొన్న ఘట్కేసర్ మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. తెలుగులో అనేక చిన్న మరియు పెద్ద వ్యాపార ఆలోచనలలో రియల్ ఎస్టేట్, బిల్డర్స్, సివిల్స్ క్రాకెర్స్ బిజినెస్ అదేవిధంగా చిన్న వ్యాపారం టిఫిన్ సేవలు, కొవ్వొత్తుల తయారీ, సబ్బు మరియు డిటర్జెంట్ తయారీ, కంటెంట్ రైటింగ్, హెూమ్ ట్యూటరింగ్, బ్యూటీ సర్వీసెస్ మరియు చేతితో తయారు చేసిన చేతిపనులు ఉన్నాయి . ఇతర ఎంపికలలో పుట్టగొడుగుల పెంపకం, ఊరగాయ ఉత్పత్తి ( పికిల్ మార్ట్ ఫ్రాంచైజ్ ) మరియు వివిధ తయారీ వ్యాపారాలు ఉన్నాయని తక్కువ పెట్టుబడి, గృహ ఆధారిత ఎంపిక చేసుకొని టిఫిన్ సర్వీస్ ఇంట్లో వండిన ఆహార డెలివరీ మీరు వంట చేయడం ఆనందిస్తే, ఆదాయం సంపాదించడానికి ఇది గొప్ప మార్గం కావచ్చు, ముఖ్యంగా మీ ప్రాంతంలో ఇంట్లో వండిన భోజనానికి డిమాండ్ ఉంటదని ఇలా అనేక వ్యాపారలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్, యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నాయకులు రాజు, హైద్రాబాద్ బిసినెస్ సమూహ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిప్రియ నగర్‌లో గట్స్ తైక్వాండో ఇనిస్టిట్యూట్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**ఘట్కేసర్, ఆగస్టు,23 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య అతిధులుగా హాజరై సర్టిఫికెట్స్ ప్రదానం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిప్రియ నగర్‌లో గట్స్ తైక్వాండో ఇన్టిట్యూట్‌లో విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ముఖ్య అతిధులుగా హాజరై సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. "మార్షల్ ఆర్ట్స్ కేవలం శారీరక దారుఢ్యం కోసం మాత్రమే కాదు, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి కూడా ఉపయోగపడుతుంది. పిల్లలు క్రీడల్లో రాణిస్తే వారి భవిష్యత్తు ప్రకాశవంతం అవుతుంది. పాఠశాలలతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులు గుర్తించాలి. స్థానిక ప్రతిభను ప్రోత్సహించడానికి మేము ఎల్లప్పుడూ ముందుంటాం" అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాజ్ కుమార్, కోచ్ అనిల్, ఆర్గనైజర్ చరణ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేముల మహేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు



**ఘట్కేసర్ (జనంసాక్షి) :** మేడ్చల్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ జన్మదిన సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘణపురం గ్రామ పంచాయతీలో తన స్వగృహంలో నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఘట్కేసర్ మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుగూరి మాచేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ ఆలయ ధర్మకర్త మెరుగు నరేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకట నారాయణ,, మేకల దాసు, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సమితి మమ వికలాంగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ మొక్క ఉపేందర్ గౌడ్, నాయకులు కాయ్యుమ్, సత్తి రెడ్డి , బాలరాజ్, కడపోల్ల రాజు, నర్సింగ్ రావు, వివిధ హెూదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నాం



**కొంపల్లి సుచిత్ర ఆగస్టు 23 (జనం సాక్షి) :** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ కాలనీ ఎన్క్లేవ్ నందు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి.పర్యటించారు. ఈ సందర్భంగా జయభేరి పార్క్ కాలనీ విసి హెూమ్స్ లో నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కొంపల్లి మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచామని, పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా నూతనంగా వెలుస్తున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పన అనేది నిరంతర ప్రక్రియ అని, అభివృద్ధిలో చెంది రానున్న కొద్ది రోజుల్లోనే జయభేరి పార్క్ కాలనీ ప్రాంతాలలో సిసి రోడ్డు పనులు, పార్కు అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు వీధిదీపాల ఏర్పాటుతో పాటు వర్షపు నీటి వరద, కుక్కల బెడద సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి కొంపల్లి, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, డిఈలు తిరుపతి, రాజు ఝా, వాటర్ వర్క్స్ డిజిఎం త్రినాధ రావు, ఏఈలు ప్రవీణ్, శ్రీనివాస్, మేనేజర్ శ్రీధర్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, జయభేరి పార్క్ కాలనీవాసులు వాసుదేవ రెడ్డి, కిట్టు, నరసింహారెడ్డి, ఆనంద్, రామభద్ర రాజు, శారదా, విజి హెూమ్స్ వాసులు సతీష్ గౌడ్, సురేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, సత్య ప్రకాష్, శివ, కిరీటి గౌడ్, వినోద్ రెడ్డి, ప్రదీప్, భరత్, నాగార్జున పాల్గొన్నారు.

# బిజెఎంసిలో గణేష్ నవరాత్రులు నిమజ్జనాల ఏర్పాట్లు సజావుగా సాగాలి




**రాజేంద్రనగర్, ఆగస్టు23(జనం సాక్షి) :** బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని జరగబోవు వినాయక నవరాత్రులు, నిమజ్జన ఏర్పాట్లు సజావుగా సాగాలని వివిధ శాఖల అధికారులతో కమిషనర్ శరత్చంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శనివారం పీరం చెరువు , కిస్మత్పుర, జలమండలి, విద్యుత్, దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, ట్రాఫిక్ పోలీస్, నీటిపారుదలశాఖ అధికారులతో గణేష్ నవరాత్రుల ఏర్పాట్లు, నిర్వహణ బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని పీరం చెరువు, కిస్మత్ పూర్ బ్రిడ్జి నిమజ్జనంల ఏర్పాట్లు పై సమీక్షించారు. మునిసిపల్ అధికారులతో 100 రోజుల కార్యచరణ ప్రణాళిక, ఇందిరమ్మ ఇండ్లు పునః సమీక్ష , నూతన రేషన్ కార్డుల విచారణ, ఋతుపవనాల అత్యవసర బృందం కార్యచరణ ప్రణాళిక వివిధ వార్డులలో పారిశుధ్య పనులు నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ దృవీకరణ పాత్రల జారీ, భవన నిర్మాణ అనుమతులు, ధ్రువీకరణ పత్రాల విడుదల, అక్రమ నిర్మాణల పై చర్యలు, ప్రకటనల పన్నుల వసూలు, కోర్టు కేసులు, నూతన సంఘాల ఏర్పాటు, వివిధ లక్ష్యాల సాదన, స్ట్రీట్ వెండర్స్ జోన్స్ విధానం, భువన్ జీయో ట్యాగ్గింగ్, ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, అన్-అస్సెస్డ్ అండర్ అస్సెస్డ్ పన్ను విధింపు, ఇంజినీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, రిపైర్స్, వన మహెూత్సవం నందు టార్గెట్ ప్రకారము మొక్కలు నాటుట సంరక్షణ పై పలు శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ యాదయ్య, ఏఈ రాజ్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జానంపేట గ్రామ నివాసికి డాక్టరేట్ డిగ్రీ పట్టా

**శ్రీరంగాపూర్ (జనం సాక్షి) :** శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని జానంపేట గ్రామ నివాసి అయిన యు. శంకర్ ఇటీవల 2024 సంవత్సరం చివర్లో పి హెచ్ డి ని తెలంగాణలో ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేయగా 19.08.2025 నాడు ఉస్మానియా యూనివర్సిటీ తన 84 వ స్నాతకోత్సవం కార్యక్రమంలో పి హెచ్ డి డిగ్రీ నీ ఇస్రో చైర్మన్ వి నారాయణన్ మరియు యూనివర్సిటీ ఉపకులపతి రాములు మొలుగారం కలిసి అందజేశారు. పి హెచ్ డి డిగ్రీ నీ అందుకోవడం ద్వారా జీవితంలో ఒక మైలు రాయిని చేరుకోవడం గా భావిస్తున్నట్టు మరియు నా ఈ చదువులు చిన్నప్పటి నుంచి ఎంతో కష్టాలను అనుభవించి సహకరించిన తల్లిదండ్రులకు మరియు గురువులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. శంకర్ ప్రస్తుతం పానగల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల లో ఎకనామిక్స్ లెక్చరర్ గా పని చేస్తున్నారు. తోటి అధ్యాపకునికి పి హెచ్ డి డిగ్రీ అవార్డు అవ్వడం తో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సహచర అధ్యాపకులు ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు .

# రౌడీ షీటర్లు మారండి.. మంచిగా బతకండి : ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి బ్యూరో ఆగస్టు 21 జనంసాక్షి :** రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేయడం, పదే పదే ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్న రౌడీలు సమాజంలో మంచి నడవడికతో జీవిస్తూ అందరి ఆదరణ గౌరవాన్ని పొందాలని,జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 106 మంది రౌడీషీటర్లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి,తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేరస్థులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యం అని నేరస్థులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని మొండిగా ఉండి, తమ పాత పద్ధతులను వదులుకోని వారి మీద అదేవిధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్) నమోదు చేస్తామని హెచ్చరించారు.నేరం చేసే ముందు, మీరు మీ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి, షీటర్లు మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదా పడినట్లయితే, వారి సీట్లు తొలగించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండాతమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు. ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రానున్న పండుగల సందర్భంగా జిల్లా పరిధిలో ఎలాంటి మతపరమైన గొడవలు, అమాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, జిల్లాలో అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలు పోలీసు సిబ్బంది రౌడీషీటర్స్, తదితరులు పాల్గొన్నారు.